APTEL/2015/65279
Postal Reg.No: MPM/L22/VNEWS/22-24





# V న్యూస్

మన ఊరు - మన వార్తలు

తెలుగు దినపత్రిక

e-mail : vnewsmachilipatnam@gmail.com
e-mail : vnewsindia@gmail.com





సంపుటి :9 సంచిక : 211 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మం, వైఎస్ఆర్ కడప, ఒంగోలు, పొట్టి శ్రీరాములు నెల్లూరు 06-01-2023 శుక్రవారం పేజీలు :4 వెల : రూ.3/-

# పాఠశాల విద్యాశాఖపై సీఎం జగన్ సమీక్ష



**అమరావతి :** పాఠశాల విద్యాశాఖపై తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ పూర్తయిందని అధికారులు వెల్లడించారు. ట్యాబుల మెయింటైనెన్స్‌కు సంబంధించి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సర్వీస్ సెంటర్‌ను కంపెనీ ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అధికారులు తెలిపారు. ట్యాబుల్లో ఎలాంటి సమస్య ఉన్నా వారం రోజుల్లో మరమ్మత్తు చేసి లేదా కొత్త ట్యాబ్‌ను విద్యార్థికి అందించాలని సీఎం ఆదేశించారు.

ట్యాబ్‌ల వాడకం? పాఠాలను నేర్చుకుంటున్న తీరు తదితర అంశాలపై ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉంటుందనిహొఅధికారులు వివరించారు. డేటా అనలిటిక్స్ ద్వారా విద్యార్థులు నేర్చుకుంటున్న తీరుపై నిరంతర పరిశీలన ఉండాలని, దీనికి అనుగుణంగా హెడ్ మాస్టర్, ఎంఈఓలు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని సీఎం అన్నారు. తరగతి గదుల డిజిటలైజేషన్‌లో భాగంగా ఐఎఫ్‌పీ ప్యానెల్స్ ఏర్పాటుపై తీసుకుంటున్న చర్యలను అధికారులుహొవివరించారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే నాటికి ఐఎఫ్‌పీ ప్యానెల్స్ ఏర్పాటు కావాలని సీఎం ఆదేశించారు. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ వద్దన్న సీఎం.. ఈ డిజిటల్ స్క్రీన్లు వల్ల విద్యార్థులకు అత్యుత్తమ బోధన అందాలనిహొసీఎం అన్నారు. వీటిని ఉపయోగించుకుని ఎలా బోధన చేయాలో టీచర్లకు చక్కటి అవగాహన, శిక్షణ కల్పించాలనిహొసీఎం పేర్కొన్నారు.

పిల్లలు అందరి వద్దా డిక్షనరీలు ఉన్నాయా? లేవా? మరోసారి పరిశీలన చేయాలన్న సీఎం.. లేని పిల్లలు అందరికీ డిక్షనరీలు ఇవ్వాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం విద్యా కానుక కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేసుకోవాలని సీఎం ఆదేశించారు. విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పిల్లలకు విద్యా కానుక అందాలన్నారు.

పాఠశాలల్లో సబ్జెక్టుల వారీగా టీచర్లు ఉండేలా చూసుకోవాలి. ఏ స్కూల్లో లేకపోయినా వెంటనే టీచర్లు ఉండేలా చూసుకోవాలి. సబ్జెక్టుల వారీగా టీచర్లను పెట్టడం వల్ల బోధనలో నాణ్యత పెరుగుతుందని, విద్యార్థుల అభ్యాసం కూడా మెరుగుపడుతుంది. డీఎస్సీ 98 అభ్యర్థులకు పోస్టింగులు త్వరగా ఇవ్వాలని సీఎం ఆదేశం. గోరుముద్ద నాణ్యతను నిరంతర పరిశీలన చేయాలి. అన్ని స్కూళ్లు, అంగన్వాడీలకు సార్టెక్స్ ఫోర్టిఫైడ్ బియ్యం మాత్రమే సరఫరా చేయాలని సీఎం ఆదేశాలు జారీ. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీవద్దన్న సీఎం. సీఎం ఆదేశాల మేరకు ప్రత్యేక లేబుల్‌తో ఈ బియ్యాన్ని అన్ని పాఠశాలలు, అంగన్వాడీలు, అన్ని గురుకుల పాఠశాలలకు, హాస్టళ్లకు సరఫరా చేస్తున్నట్టు తెలిపిన అధికారులు. ఇప్పుడు ఇస్తున్న ఆహారానికి అదనంగా స్కూలు పిల్లలకు బెల్లంతో రాగి మాల్ట్ ఇవ్వాలని సీఎం ఆదేశం. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి రాగిమాల్ట్ సరఫరా చేయాలని ఆదేశం. వారానికి మూడు రోజులు పిల్లలకు గ్లాసుడు రాగిమాల్ట్. ఐరన్, కాల్షియం లోపం నివారణకు ఇది ఉపయోగపడుతుందన్న సీఎం. నాడు–నేడు కింద బాగుచేసిన పాఠశాలల్లో సౌకర్యాల నిర్వహణపై నిరంతర పరిశీలన ఉండాలన్న సీఎం. ఎస్ఎంఎఫ్, టీఎంఎఫ్ నిధులను వినియోగించుకుని ఏ సమస్య వచ్చినా వెంటనే మరమ్మతులు చేపట్టాలన్న సీఎం

# పిరికితనంతో తప్పుడు కేసులు.. ఏపీలో అత్యవసర పరిస్థితి: చంద్రబాబు

**కుప్పం :** సీఎం జగన్‌కు ఓటమి భయం పట్టుకుందని.. పిరికితనంతో తప్పుడు కేసులు పెట్టి తమ పర్యటనలను అడ్డుకోవాలనుకుంటున్నారని తెదేపా అధినేత చంద్రబాబు విమర్శించారు. కొంతమంది పోలీసులు వాళ్ల స్వార్థం కోసం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఏపీలో అత్యవసర పరిస్థితి ఉందని వ్యాఖ్యానించారు. కుప్పంలో మీడియాతో ఆయన మాట్లాడారు.

రాష్ట్రంలోని 5కోట్ల మంది ప్రజలు బాధపడుతుంటే శాడిస్ట్ సీఎం ఆనందపడుతున్నారని చంద్రబాబు దుయ్యబట్టారు. రోడ్డు షోలు, సభలపై నియంత్రణకు చీకటి జీవో తీసుకొచ్చారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ అరాచకశక్తిగా మారి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు. పోలీసులు తీసుకెళ్లిన తెదేపా చైతన్య రథం వాహనాన్ని వెంటనే తిరిగివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. చైతన్య రథాన్ని పోలీసులు తీసుకెళ్లినందుకు నిరసనగా ఆర్అండ్‌బీ అతిథిగృహం నుంచి ఎం.ఎం. కల్యాణ మండపం వరకు చంద్రబాబు పాదయాత్రగా వెళ్లారు.

**రోడ్డు షోలు రాష్ట్రానికి కొత్తా?**

"40 ఏళ్లు పోరాడిన పార్టీ తెదేపా. ఎన్నో ఇబ్బందులను సమర్థంగా ఎదుర్కొన్నాం. రాష్ట్రాన్ని అంధకారం చేయకూడదని పోరాడుతున్నాం. తప్పుడు కేసులు పెట్టి మమ్మల్ని అడ్డుకోవాలని చూస్తున్నారు. ఎవరు కనపబడితే వాళ్లపై కేసు పెట్టి జైల్లో పెడతారా? నేను సీఎంగా ఉన్నప్పుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, షర్మిల, జగన్ పాదయాత్రలు చేశారు. ఆ పాదయాత్రలకు పోలీసు భద్రత కల్పించా. ఇప్పుడు వీళ్లు మాత్రం నా నియోజకవర్గంలో నేను తిరుగుతుంటే అడ్డుపడుతున్నారు. దాడి చేసి తిరిగి మాపైనే కేసులు పెడుతున్నారు. పోలీసు వ్యవస్థలో కొందరు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. రాష్ట్రాన్ని కాపాడే ఈ పోరాటంలో పోలీసుల సహకారం అవసరం. చట్టాలను అతిక్రమించిన పోలీసులూ నేరస్థులే. జిల్లా ఎస్పీ లా అండ్ ఆర్డర్‌ను కాపాడేందుకు వచ్చారా? తెదేపా కార్యకర్తలపై దాడులకు వచ్చారా? రోడ్డు షోలు రాష్ట్రానికి కొత్తా? గత 70 ఏళ్ల నుంచి జరగలేదా? జగన్ పాదయాత్రలో రోడ్డుషోలు జరగలేదా?



**పోలీసులపై ప్రైవేటు కేసులు పెడతాం.. బోనెక్కిస్తాం**

తెదేపా నేతలు బయటకు రాకుండా చేసేందుకు పోలీసులు చేసిన కుట్రలో భాగంగానే కందుకూరు, గుంటూరు ఘటనలు జరిగాయి. ఇప్పుడు కుప్పంలోనూ ఆ తరహాలోనే చేస్తున్నారు. ఏంటీ అరాచకాలు? అయినా మేం భయపడం.. ప్రజాపోరాటం చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడతాం. పోలీసు వ్యవస్థపై కేసులు పెడతాం. చట్టాన్ని అతిక్రమించిన పోలీసులపై ప్రైవేటు కేసులు పెట్టి బోనెక్కిస్తాం. శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులు పెట్టాలనుకుంటే.. మీకూ కుటుంబాలు ఉన్నాయి. వాళ్లు బాధపడితే తెలుస్తుంది. 5 కోట్ల మంది ప్రజలు ఒకవైపు.. జగన్ మరో వైపు. వైకాపా నేతలు రాష్ట్రాన్ని కాపాడతారా? సైకో పక్కన ఉంటారా?వాళ్లే ఆలోచించుకోవాలి" అని చంద్రబాబు అన్నారు.

# జిల్లా రెడ్‌క్రాస్‌లో అంతా గప్‌చుప్...!

## -లైఫ్ మెంబర్స్‌తో పనేలేదు!!
## -పాత వారికి సమాచారమే ఉండటంలేదు!!
## -కొత్తవారితో కుటుంబ కార్యక్రమంగా క్యాంపులు!!!

**(విన్యూస్–మచిలీపట్నం):** జిల్లా రెడ్‌క్రాస్‌లో అంతా గప్‌చుప్‌గా వ్యవహారాలు సాగుతున్నాయి. ఎవరితో సంప్రదింపులు లేకుండా లైఫ్ మెంబర్లకు సమాచారం లేకుండా ఓ కుటుంబ సంస్థలాగా సొంత వ్యాపార సంస్థగా నడుపుతున్నారనే వాదనలు గత కొన్ని రోజులుగా వినిపిస్తున్నాయి. ఏ కార్యక్రమం ఎపుడు చేపడతారో ఎక్కడ చేస్తున్నారో ఆ క్షణం వరకు తెలియడం లేదంటే పరిస్థితి ఏ రీతిలో ఉందో వేరే చెప్పనక్కర్లేదు. అంతా పక్కా ప్రణాళికతో రెడ్‌క్రాస్ సంస్థ మేనేజ్‌మెంట్ కమిటీలో ఓ కుటుంబం పాగా వేసిందని పలువురు ఆరోపిస్తున్నారు. అనుకూలమైన వారితోను, కుటుంబ సభ్యులతో లైఫ్ మెంబర్‌షిప్‌లు కట్టించేసి ఉన్నటుండి సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి జిల్లా రెడ్‌క్రాస్ ఓవర్‌టేక్ చేసినట్లుగా పాత లైఫ్ మెంబర్లు అభిప్రాయపడుతున్నారు. అయితే ఎదో ఒకలాగ కమిటీలోకి వచ్చినా ఆ తర్వాత అన్నా కార్యక్రమాలు పారదర్శకంగాను, అందరితో సంప్రదించి చేయాల్సి ఉండగా ఎవరూ అక్కర్లేదు అంతా మా ఇష్టప్రకారమే అనే చందాన నిర్వహించేస్తూ కలెక్టర్ తదితర జిల్లా అధికారులను మాత్రం పక్కదోవ పట్టిస్తున్నారని వారు వాపోతున్నారు.

**లైఫ్ మెంబర్లతో పనేలేదు!**

రెడ్ క్రాస్ సంస్థ అంతర్జాతీయ సేవా సంస్థ. ప్రకృతి విపత్తుల సమయంలో ఆయా దేశాల్లో ప్రదేశాల్లో రెడ్‌క్రాస్ తరపున సేవా కార్యక్రమాలు, సాయం అందించే కార్యక్రమాలు చేపడుతుండటం సర్వసాధారణం. ఈ క్రమంలో లైఫ్ మెంబర్లదే కీలక పాత్ర. ఎంతో కాలంగా లైఫ్ మెంబర్లతో ఏర్పాటైన కమిటీ జిల్లా, డివిజన్, మండల స్థాయి కమిటీలు రెడ్ క్రాస్ సంస్థ నిర్దేశించిన సేవా కార్యక్రమాలు చేపడుతూ ఉంటుంది. అయితే ప్రస్తుతం కృష్ణాజిల్లా రెడ్‌క్రాస్ సంస్థ కార్యక్రమాలు చూస్తుంటే లైఫ్ మెంబర్లతో పనే లేదనే వాదనలకు బలాన్నిస్తున్నాయి. ఎంతో కాలంగా రెడ్‌క్రాస్ లైఫ్ మెంబర్లుగా ఉన్న వారికి కూడా కనీస సమాచారం లేకుండా కార్యక్రమాలు చేపట్టడం పట్ల వారు అభ్యంతరం తెలియజేస్తున్నారు. అసలు లైఫ్ మెంబర్లకు సమాచారం లేకుండా కార్యక్రమాలు చేపడుతుండటం వెనుక ఆంతర్యం ఏమిటని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**మేనేజ్‌మెంట్ కమిటీనా..కుటుంబ కమిటీనా?**

గమ్మత్తు అయిన విషయం ఏమిటంటే రెడ్‌క్రాస్ మేనేజ్‌మెంట్‌కమిటీ చూస్తే తత్వం బోధపడుతుంది. మేనేజ్‌మెంట్ కమిటీలో అందరూ చుట్టాలు, కుటుంబ సభ్యులే ఉండటం గమనార్హం. ఎవరికి చెప్పకుండా కుటుంబ సభ్యులు, చుట్టాలతో మేనేజ్‌మెంట్ కమిటీ ఏర్పాటు చేసేసుకుని కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని లైఫ్ మెంబర్లు ఆరోపిస్తున్నారు. చుట్టాలు, కుటుంబసభ్యులతో కూడిన మేనేజ్‌మెంట్ కమిటీ ఉంటే ఇక లైఫ్ మెంబర్లతో పనేమి ఉంటుందని వారు వాపోతున్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి రెడ్‌క్రాస్ వ్యవహారాలను గాడిలో పెట్టేలా చర్యలు చేపట్టాలని, కొన్నేళ్లుగా లైఫ్ మెంబర్లకు సమాచారం ఉండేలా కార్యక్రమాలు అందరి సమన్వయంతో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని లైఫ్‌మెంబర్లు డిమాండ్ చేస్తున్నారు.















V న్యూస్

# ఆమెను చంపింది ఎవరు?

కొన్ని ఘటనలు ఉలిక్కిపడేలా చేస్తాయి. విస్మరిస్తున్న వాస్తవాలను కటువుగా కళ్ళెదుట నిలిపి, జవా బివ్వమని ప్రశ్నిస్తాయి. కొత్త సంవత్సరాన్ని స్వాగతిస్తున్న క్షణాలలో ఢిల్లీలో జరిగిన దారుణ ఘటన అలాంటిదే. న్యూ ఇయర్ పార్టీ నుంచి స్కూటీ మీద ఇంటికి తిరిగి వెళుతున్న అంజలి అనే 20 ఏళ్ళ చిరుద్యోగిని ఎదురుగా కారులో అయిదుగురు యువకులు ఢీ కొట్టి, సుల్తాన్‌పురి నుంచి కంఝూ వాలా వరకు 12 కి.మీ పైగా అలాగే రోడ్డుపై కారుతో ఈడ్చుకెళ్ళి ప్రాణం తీసిన ఘటన ఘోరం. బాధితురాలిపై అత్యాచారం జరగలేదని తేల్చినా, తలకూ, వెన్నుకూ బలంగా దెబ్బలు తగిలాయనీ, పక్కటెముకలు బయటకొచ్చాయనీ, మెదడు మిస్సయిందనీ చెబుతుంటే ఒళ్ళు జలదరిస్తుంది

కారు ముందు భాగంలో ఎడమవైపు చక్రం కింద ఇరుక్కొని, రక్షించమని కేకలు పెడుతున్నా పట్టించుకోని వాహనదారుల మదోన్మత్తత వల్ల ఒంటి నిండా 40కి పైగా గాయాలతో బాధితురాలు ప్రాణాలు కోల్పోవడం కలచివేస్తుంది. కాపాడమని ఆమె అరుస్తున్నా, ప్రత్యక్షసాక్షి ఒకరు కారును వెంబడిస్తూ పదే పదే ఫోన్ చేసినా పట్టించుకోని గస్తీ పోలీసుల లోపం కోపం తెప్పిస్తుంది. ఇది అరుదైన ప్రమాదం కాదు, అమానవీయ హత్య అనిపిస్తుంది. మంచు కమ్మేసిన శీతకాలంలో... దారి కనిపించని చిమ్మచీకటిలో... ఢిల్లీలో వెలగని వీధి దీపాలు, లోపభూయిష్ఠ పాలనా వ్యవస్థ, అలక్ష్యం చూపిన పోలీసులు, ఒంటరి స్త్రీని చూస్తే చెలరేగే వంకర బుద్ధులు – ఇలా అందరూ కలసి చేసిన హత్య ఇది. దీంతో, అమృతోత్సవ భారతంలోనూ బయట ఎంత సురక్షితమనే ప్రశ్న ఉదయిస్తుంది.

కేంద్ర హోమ్‌శాఖ ఈ ఘటనను తీవ్రంగా పరిగణించి, నివేదిక కోరడంతో ఢిల్లీ పోలీసులు అప్రమత్తం కాక తప్పలేదు. హంతక వాహనం తమ ముందు నుంచే పోతున్నా పట్టించుకోని పోలీస్ గస్తీ వ్యాన్ సహా అనేక లోపాలు జరిగాయని ఒప్పుకోక తప్పలేదు. మృతురాలితో కలసి ఆ రాత్రి స్కూటీపై ప్రయాణించి, ప్రమాదం జరిగాక ఎవరికీ ఏమీ చెప్పకుండా పోయిన రెండో యువతి నిధి మాటలు, చేష్టలు అనుమానాస్పదమే. కారు కింద యువతి ఉందని తెలీక బండి నడిపామంటున్న నిందితుల మాటలూ నమ్మశక్యం కానివి. వారు అక్కడక్కడే అనేక యూ టర్న్‌లు తీసుకుంటూ బండి నడిపిన విధానం కారు కింది బాధితురాలి శరీరాన్ని వదిలించుకోవాలని చేసిన ప్రయత్నమే. అందరి దృష్టితో ఇప్పుడిప్పుడే వేగవంతమవుతున్న దర్యాప్తులో పోనూపోనూ మరిన్ని బయటపడవచ్చు.

నేరం జరగకుండా నిరోధించాలి, ఒకవేళ జరిగితే త్వరితిగతిన సాక్ష్యాధారాలు సేకరించాలి. ఈ రెంటిలోనూ ఢిల్లీ పోలీసులు విఫలమయ్యారు. ఓ ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలో పనిచేస్తూ, తండ్రి లేని కుటుంబానికి తానే ఆధారమైన అమ్మాయి ప్రాణాలు కోల్పోయిన ఈ కంఝూవాలా ఘటన అనేక చేదు నిజాలు చెబుతోంది. ఘటనవేళ ప్రత్యక్షసాక్షి పదే పదే ఫోన్ చేసినా, పోలీస్ స్పందన అమితాలస్యమైంది. ప్రమాదం జరిగినా కారును వేగంగా ముందుకూ వెనకకూ దూకిస్తూ, కిలోమీటర్ల దూరం పోనిచ్చిన యువకుల తీరు చట్టమంటే భయం లేనితనానికి ప్రతీక. అలాగే, పోలీసులకూ, పౌరవ్యవస్థలకూ మధ్య సమన్వయమూ కొరవడింది. 'పోలీస్ కంట్రోల్ రూమ్' వ్యాన్ తమ దోవలో ఎదురుపడ్డా హంతక వాహనాన్ని ఆపకపోవడం మరీ దారుణం. పోలీస్ స్పందనలో పెరగాల్సిన వేగం సహా ఇది అనేక పాఠాలు నేర్పుతోంది.

అయితే, ఈ ఘటన పాలకులు చేపట్టాల్సిన చర్యలకు బదులు ఢిల్లీని పాలిస్తున్న ఆప్, దేశాన్ని పాలిస్తున్న బీజేపీల మధ్య ఆరోపణల పర్వానికి దారితీసింది. అరెస్టయిన నిందితుల్లో ఒకరు బీజేపీ సభ్యుడు కావడం అగ్నికి ఆజ్యం పోసింది. రాజకీయాలు పక్కనపెడితే, ఢిల్లీ లాంటి చోట కొన్నేళ్ళ క్రితం దాకా కేంద్రీయ పోలీసు స్పందనా వ్యవస్థ ఉండేది. ఎక్కడ నుంచి సహాయం కోరుతూ ఏ కాల్ వచ్చినా యంత్రాంగం అప్రమత్తమై, దగ్గరలోని సిబ్బందిని హుటాహుటిన పంపే వీలుండేది. ఆ వ్యవస్థను మార్చేయడం పెద్ద పొరపాటు. ఆ కేంద్రీయ వ్యవస్థను వెంటనే పునరుద్ధరించాలి. మహిళా పోలీస్ స్టేషన్లతో పాటు మహిళా గస్తీ సిబ్బంది అవసరం. దాని వల్ల సామాన్య మహిళలకు భరోసా పెరుగుతుంది. 24 గంటల పోలీస్ పోస్టుల సమర్థ నిర్వహణ, గస్తీ, ఎలక్ట్రానిక్ నిఘా చట్టాన్ని అతిక్రమించాలనుకొనేవారికి బెదురు పుట్టిస్తాయి.

దేశంలో రోజూ 415 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని లెక్క. పైగా, 2021లో రోడ్డు ప్రమాద మరణాల్లో సగం మంది ద్విచక్ర వాహనదారులే. ఈ పరిస్థితుల్లో ఆఫీసు పని ముగిసి, రాత్రి పొద్దుపోయి ఇంటికి వచ్చేవారి భద్రత ఎలా? ఇక, క్రికెటర్ రిషభ్ పంత్ ప్రాణాలతో బయట పడ్డ ఘోర రోడ్డు ప్రమాదఘటన లాంటివి రహదారి భద్రతపై దృష్టి పెంచాలని గుర్తు చేస్తున్నాయి.

ఒకపక్క అధిక వేగం, తప్పుడు లేన్లలో డ్రైవింగ్, సిగ్నల్స్ ఉల్లంఘన, రోడ్డుపైనే పార్కింగ్, అధిక శబ్దంతో హారన్ కొట్టడం లాంటి అనేక తప్పులు, మరోపక్క మత్తులో అమాయకుల ప్రాణం తీస్తున్న తాజా కంఝూవాలా ఘటన లాంటివి జరుగుతుంటే గుడ్లప్పగించి చూస్తే ఎలా? ఒకరు చేసే తప్పుకు వేరెవరికో శిక్ష పడే ఈ రహదారి ఘటనల్లో దోషులు భయపడేలా కఠిన శిక్షలు విధించాలి.

అమెరికా లాగా లెక్క దాటి తప్పులు చేస్తే డ్రైవింగ్‌లైసెన్స్ రద్దు లాంటివి మన దగ్గరా ప్రవేశపెట్టాలి. 'నిర్భయ' అత్యాచార – హత్యోదంతం జరిగి పదేళ్ళయినా, పాలకులు చట్టాలు చేయడమే తప్ప ప్రాథమిక చర్యలు విస్మరిస్తున్నారు. ఇలాగైతే... అర్ధరాత్రి సైతం స్త్రీ స్వేచ్ఛగా సంచరించగలిగిననాడే దేశానికి స్వాతంత్ర్యం వచ్చినట్టు అన్న గాంధీ మాటల్లో మనకు స్వాతంత్ర్యం ఎప్పటికి వచ్చేటట్టు?

# గుడివాడను ముంచెత్తుతున్న "బరంపురం గుట్కా జర్దా"

**- తెలంగాణా నుండి భారీగా సిగిరెట్ల స్మగ్లింగ్**
**- అమ్మేది, బెదిరించేది, పట్టించేది "ట్రిపుల్ ఎస్"**
**- యాక్టివా, టీవీఎస్, ఆటోల్లో సరుకు సరఫరా**
**- రిటైల్ కు ఆర్టీసీ బస్సులనూ వదిలిపెట్టడం లేదు**
**- పెరిగిన ప్యారిస్, గోల్డ్ విమల్, గోల్ట్ స్టేప్ అమ్మకాలు**
**- ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ ద్వారా చేరుకుంటున్న సిగిరెట్లు**




**(వి న్యూస్ గుడివాడ):** కృష్ణాజిల్లా గుడివాడ పట్టణాన్ని ఒడిశా రాష్ట్రం బరంపురం నుండి పెద్దఎత్తున గుట్కా, జర్దా, పాన్ మసాలా తదితర ఉత్పత్తులు ముంచెత్తుతున్నాయి. వీటితో పాటు తెలంగాణా రాష్ట్రం నుండి భారీగా విదేశీ కంపెనీలకు చెందిన పన్ను చెల్లించని సిగిరెట్లను కూడా స్మగ్లింగ్ చేస్తున్నారు. వీటన్నింటినీ రిటైల్ వ్యాపారులకు అమ్మేది, కొనకపోతే బెదిరించేది, అవసరమైతే పోలీసులకు సమాచారం ఇచ్చి పట్టించేది గుడివాడ పట్టణంలోని గీతాభవన్ రోడ్డులో ఉంటున్న "ట్రిపుల్ ఎస్" రావు అని అందరికీ తెలిసిన విషయమే. ఇక బరంపురం నుండి లారీల ద్వారా నేరుగా గుడివాడ పట్టణంలోని గీతాభవన్ రోడ్డు, మరో రెండు, మూడు ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకున్న గోడౌన్లకు గుట్కా, జర్దా ఉత్పత్తులు చేరుకుంటాయి. ఎంసి పాన్ మసాలా 30 ప్యాకెట్లను రూ.120లకు విక్రయిస్తున్నారు. మిరాజ్ జర్దా 35 దండలున్న ప్యాకెట్ ను రూ.6,500లకు అమ్మడం జరుగుతోంది. పాన్ మసాలాలో కలిపే ఏ-వన్ తోకలు 52 ప్యాకెట్లు ఉండే బస్తాను రూ. వెయ్యికి ఇస్తున్నారు. వీటిని గుడివాడ పట్టణం, రూరల్ మండలంతో పాటు కైకలూరు, బంటుమిల్లి, పామర్రు, గుడ్లవల్లేరు, చల్లపల్లి తదితర ప్రాంతాల్లోని కిళ్ళీ షాపులు, బడ్డీ కొట్లకు హీరోండా యాక్టివా, టీవీఎస్ ఎక్సెల్ సూపర్, ఆటోల్లో సరఫరా చేస్తున్నారు. ఇంకొన్ని ప్రాంతాలకు గుట్కా, జర్దా ప్యాకెట్లను అందజేయడానికి ఆర్టీసీ బస్సులను కూడా వదిలిపెట్టడం లేదు. ఇలా బరంపురం నుండి గుడివాడకు చేరుకుంటున్న గుట్కా, జర్దా ఉత్పత్తుల విలువ దాదాపు రూ.50 లక్షలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. వీటిపై భారీగా లాభాలు వేసుకుని రిటైల్ కు సరఫరా చేస్తూ రోజుకు లక్షల్లో దోచుకుంటున్నట్టుగా తెలుస్తోంది. తెలంగాణా రాష్ట్రం హైదరాబాద్ నుండి ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ ద్వారా విదేశీ కంపెనీలకు చెందిన పన్నులు చెల్లించని సిగిరెట్లను కూడా స్మగ్లింగ్ చేస్తున్నారు. ఇటీవల గన్నవరంలో దాదాపు రూ.8 కోట్ల విలువైన ప్యారిస్ కంపెనీ సిగిరెట్లను విజయవాడలోని కస్టమ్స్ కమిషనరేట్ (ప్రివెంటివ్) అధికారులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. దీన్ని కూడా ఆసరాగా చేసుకుని గుడివాడలో ప్యారిస్ కంపెనీ సిగిరెట్ల ధర గత సెప్టెంబర్ నెల నుండి అమాంతం పెంచేశారు. ప్రస్తుతం 10 పెట్టెల సిగిరెట్లను రూ.160లకు అమ్మడం జరుగుతోంది. తెలంగాణాలో వీటి ధర రూ.100లు ఉంటుందని చెబుతున్నారు. ఇక గోల్డ్ విమల్, గోల్డ్ స్టేప్ బ్రాండ్ల సిగిరెట్ల విషయానికొస్తే ఒక్కో పెట్టెలో 10 సిగిరెట్లు ఉండే 25 పెట్టెలను రూ.225లకు అమ్ముతున్నారు. ఈ విధంగా లక్షలాది రూపాయల విలువైన సిగిరెట్లు గుడివాడ ప్రాంతానికి స్మగ్లింగ్ అవుతున్నాయి. ఇంత జరుగుతున్నా ఏమీ జరగనట్టుగా సంబంధిత అధికార యంత్రాంగం వ్యవహరిస్తూ రావడంపై అనేక విమర్శలూ ఉన్నాయి. ఇటీవల కాలంలో విదేశీ కంపెనీల సిగరెట్లకు డిమాండ్ కూడా బాగా పెరిగిపోయింది. కాగా గత నెల రోజుల కిందట ఏకంగా కిళ్ళీ బడ్డీలు, బడ్డీ కొట్లలో గుట్కా, జర్దా ప్యాకెట్లను బహిరంగంగానే వేలాడదీసి అమ్మాలని, ఎవరైనా అడిగితే తన పేరు చెప్పాలని "ట్రిపుల్ ఎస్" సెలవిచ్చారు. ఆ తర్వాత ఏమైందో తెలియదు గాని మళ్ళీ ఎప్పటిలాగే గుట్టు చప్పుడు కాకుండా అమ్మే పరిస్థితికి వచ్చారు. ఇక "ట్రిపుల్ ఎస్" విషయానికొస్తే తన దగ్గర గుట్కా, జర్దా ఉత్పత్తులు, ఫారిన్ కంపెనీల సిగిరెట్లను కొనకపోతే పోలీసులతో దాడులు చేయిస్తానని బెదిరించి మరీ అక్రమ వ్యాపారం చేయిస్తున్నాడు. బహిరంగంగానే ఎవరెవరికి ఎంతెంత ఇస్తున్నాడో రిటైల్ వ్యాపారుల దగ్గర చెప్పుకుంటూ సరుకును అమ్ముకుంటున్నాడు. నికోటిన్ కలిపిన ఆహార ఉత్పత్తులు, గుట్కా, పాన్ మసాలా, నమిలే పొగాకు పదార్థాలన్నింటిపై ప్రభుత్వం నిషేధం విధించింది. వీటిని ఏ పేరుతోనైనా తయారు చేయడం, అమ్మడం, సరఫరా చేయడం, నిల్వ చేయడం వంటివి నేరంగా పరిగణిస్తున్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఆహార భద్రతా కమిషనర్ హెచ్చరికలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గుడివాడ పట్టణంలో జరుగుతున్న గుట్కా, జర్దా, విదేశీ కంపెనీల సిగిరెట్ల విక్రయాలపై సంబంధిత అధికారులు దృష్టిసారించి వాటిని అరికట్టే విషయంలో కఠినంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆర్టీసీ లక్కీడిప్ విజేతలకు బహుమతులు అందజేత




**(వి న్యూస్ – మచిలీపట్నం):** మచిలీపట్నం డిపోలో బస్సు ప్రయాణికుల టికెట్స్ తో నిర్వహించిన లక్కీడిప్ విజేతలకు గురువారం బహుమతులను డిపో మేనేజర్ టి పెద్దిరాజు అందజేశారు. గిఫ్ట్ స్కీం డ్రా తీయగా బహుమతి పొందిన ప్రయాణికులు వివరాలు ఇలా ఉన్నాయి. విజయవాడ రూట్ లో మాగంటి కుసుమప్రియ ఏలూరు రూట్లో సీతారామరెడ్డి ,హాబంటుమిల్లి రూట్ లోహాఎంఎల్ స్వాతి బహుమతులు పొందారు.హాడిసెంబర్ లోహారూట్ల లో ప్రయాణించిన వారిలో లక్కీ డిప్ ద్వారా ఎంపికైన ఆయాహాముగ్గురుహాప్రయాణీకులకు హైదర్ జ్యూయలరీ వారి సౌజన్యంతో విలువైన బహుమతులు అందజేశారు. . ప్రయాణీకులు ఈ సదవకాశాన్ని బస్సు దిగేటప్పుడు టికెట్లు వెనుక ఫోన్ నంబర్, పేరు రాసి నిర్దేశించిన డబ్బాలో వేయడం ద్వారా గిఫ్ట్ స్కీము ప్రయోజనాలను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా డిపో మేనేజర్ తెలిపారు.

# చింతయ్యకు ఏపీయూడబ్ల్యూజే నేతల పరామర్శ



**(వి న్యూస్ బంటుమిల్లి):** గుండె శస్త్ర చికిత్స చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ఇంటికి వచ్చిన ఏపీయూడబ్ల్యూజే సీనియర్ నాయకుడు, బంటుమిల్లి విశాలాంధ్ర రిపోర్టర్ చింతయ్యను కృష్ణాజిల్లా సభ్యత్వ నమోదు పునరుద్ధరణ కమిటీ నాయకులు పరామర్శించారు. బంటుమిల్లి లోని ఆయన స్వగృహానికి వెళ్లిన నాయకులు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. యూనియన్ పరంగా ఎప్పుడు ఎలాంటి సహాయం కావాలన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఆపరేషన్ చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావడం పట్ల యూనియన్ ఎంతో సంతోషిస్తుందన్నారు. రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఐ వి సుబ్బారావు చందు జనార్ధన్, ఐజేయు నాయకులు అంబటి ఆంజనేయులు గారు చింతయ్య ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీసినట్లు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. చింతయ్యను కలసి పరామర్శించిన వారిలో జిల్లా కన్వీనర్ చలమలశెట్టి రమేష్ బాబు, అవనిగడ్డ సభ్యత్వ నమోదు కమిటీ ప్రతినిధి, జిల్లా నాయకుడు అడపా సాయిబాబు, గుడివాడ నియోజకవర్గ నుంచి గుడివాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, జిల్లా నాయకులు గూడపాటి రాజు, పాత శ్యామ్, పెడన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గంగాధర్, విజయవాడ ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు, సీనియర్ నాయకుడు నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# నెల్లూరు రవీంద్ర భారతి స్కూల్ నందు సైన్స్ ఒలంపియాడ్ స్వర్ణపతకం విజయ పరంపర




**(వి న్యూస్ మచిలీపట్నం):** స్థానిక సుకర్లాబాద్ లో నెల్లూరు రవీంద్ర భారతి స్కూల్ నందు సైన్స్ ఒలంపియాడ్ స్వర్ణపతకం విజయ పరంపర. జాతీయ స్థాయిలో జరిగిన సైన్సు ఒలంపియడ్ పోటి పరీక్షలలో నెల్లూరు రవీంద్రభారతి విద్యార్థులు 119 మంది హాజరవ్వగా వారిలో 44 మంది బంగారు పతకాలు సాధించారు. మరో 13 మంది విద్యార్థులు లెవల్ –2 కు ఎంపిక అయినారు. విద్యార్థులతో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని, మేధోశక్తిని పెంపొందించడంలో నెల్లూరు రవీంద్రభారతి ముందుంటుందని చెప్పడంలో ఇదే ఒక నిదర్శనం. భవిష్యత్ లో విద్యార్థులు మంచి శాస్త్రవేత్తలు కావాలి అనే ఉద్దేశంతో స్కూల్ యాజమాన్యం వారు తగిన శిక్షణ, తీర్ఫిధులు ఇస్తున్నారు. అదే విధంగా నేటి సమాజం వీటి పరీక్షల ప్రపంచం కావాడంతో అందుకు తగిన విధంగా మా రవీంద్రభారతి విద్యార్థులను సంసిద్ధులను చేస్తు విద్యార్థులను న్నారు. అంతే కాకుండా మరేన్న పోటి పరీక్షలు వ్రాసేవిధంగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మేడమ్ హరిణి మాట్లాడుతూ భవిషత్తులో మరిన్ని పతకాలు సాధించాలని విద్యార్థులను అభినందించారు. దీనికి ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జి ఎం శివారెడ్డిహా, డిన్ శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయులు పరిణి , ఉపాధ్యాయులు పాల్గొని విద్యారులను అభినందించారు.

# ప్రతిపక్ష నేతల గొంతు నొక్కడానికి జీవోలు

**- మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్ రెడ్డి**



**(వి న్యూస్ రాయచోటి):** కుప్పం నియోజకవర్గానికి 7సార్లు ఎమ్మెల్యేగా, రాష్ట్రానికి 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటను పోలీసులు అడ్డుకోవడాన్ని ఖండిస్తూ టిడిపి పట్టణ అధ్యక్షుడు బోనమల ఖాదరవల్లి, రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి వతన్ నిసార్ ఆధ్వర్యంలో టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్ రెడ్డి కొత్తపల్లిలో గత రెండు వారాలుగా కొనసాగుతున్న రాష్ట్రానికి 'ఇదేం కర్మ' కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ శ్రేణులు, కార్యకర్తలతో కలిసి ఆయన బుధవారం 8వ వార్డులో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ నవ మోసాల పాలనలో ప్రజలపై మోపిన 9 భారాలు, చేసిన 9 మోసాలు, రద్దు చేసిన తొమ్మిది పథకాల గురించి టిడిపి నేతలు నోరు విప్పకుండా ఉండడానికి ఒక పథకం ప్రకారంరాష్ట్రంలో ఎక్కడా బహిరంగ సభలు, రోడ్ షోలు నిర్వహించ కూడదని జగన్ రెడ్డి కొత్త జీవో ని తీసుకు వచ్చారంటే ఏపీలో ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కడానికేనని మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డి ప్రభుత్వం పై మండిపడ్డారు. గత టిడిపి పాలనలో చంద్రబాబు నాయుడు జగన్ పాదయాత్ర పై కన్నేసి ఉంటే ఒక మీటర్ అయిన నీ యాత్ర ముందుకు సాగేదా జగన్మోహన్ రెడ్డి అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రజా వ్యతిరేకత పూర్తిగా బయటపడింది. దీంతో జగన్ రెడ్డికి ఏం చేయాలో అర్థం కాక లేని కొన్ని కొత్త జీవోలు తెచ్చి టిడిపికి అడ్డుకట్ట వేయాలనుకోవడం అవివేకం అనిపించు కుంటుంది అని ఆయన అన్నారు.

**రమేష్ రెడ్డికి గజమాలతో ఘన సన్మానం.**

మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో ఇదేం కర్మ కార్యక్రమానికి వచ్చిన టిడిపి నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్ రెడ్డికి మర్యాదపూర్వకంగా గజమాలతో ఘన స్వాగతం పలికి సన్మానించిన తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి వతన్ నిసార్, రాయచోటి నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షుడు వతన్ సలీం ఇదేం కర్మ కార్యక్రమం విరామం సమయంలో వారు తేనేటి విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాయచోటి పట్టణ అధ్యక్షుడు బోనమల ఖాదరవల్లి, అబ్బవరం మాజీ సర్పంచ్ రవీంద్ర నాయుడు, వీరభద్ర టెంపుల్ మాజీ చైర్మన్ ఎద్దుల లక్ష్మీ ప్రసాద్, రాయచోటి రూరల్ టిడిపి మండల అధ్యక్షుడు మురికినాటి సుబ్బారెడ్డి, నీవు ఆంధ్ర ముబారక్, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు నసీబ్ జాన్, హసీనా, షబ్బీర్, హాజీ, టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంటరీ సెక్రటరీ సాయి, టిడిపి యువజన పట్టణ అధ్యక్షులు మన్సూర్, మాజీ కౌన్సిలర్ జిలాని, సయ్యద్, ఇలియాస్, నాగేంద్ర, సాయి,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర భూ- సర్వే తప్పులను వెంటనే సరిదిద్దాలి

**- రైతులను క్షేత్రస్థాయి పరిశీలనలో భాగస్వామ్యం చేయాలి**
**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు**



**(వి న్యూస్ విజయవాడ):** విజయవాడలోని ప్రెస్ క్లబ్ లో గురువారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం గ్రామాల్లో నిర్వహిస్తున్న భూ– రి సర్వే పై పట్టాదారు పాసుపుస్తకం తయారీలో జరుగుతున్న లోపాలు రైతులకు చేకూరినున్న నష్టాలు, కష్టాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్, మాజీ మంత్రివర్యులు వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ మొదటి దశలో రాష్ట్ర వ్యాప్తంగా 1845 గ్రామాల్లో రీ సర్వే పూర్తి అయినట్లు రాష్ట్ర ప్రభుత్వం చెబుతుందని మొదటి దశలో రైతులకు ఇచ్చిన వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు– భూ రక్ష పథకం పాస్ పుస్తకాలు పూర్తిగా తప్పులు తడకలుగా ఉన్నాయని దీని మీద రైతు సంఘాల సమన్వయ సమితి తరపున చీఫ్ కమిషనర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్(సి సి ఎల్ ఏ)కు మేము విజ్ఞప్తి చేసిన తప్పులను సరి చేయడానికి జారీ చేసిన జీవోలను ప్రజలకు తెలిసేలా ప్రకటించకపోగా వాటిని రైతులకు అందజేయకపోవడం గర్హనీయం అన్నారు. రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఎర్నేని నాగేంద్రం మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడేలా పాస్ పుస్తకాలను పునర్ముద్రించి స్టాండర్డ్ ఆపరేషన్ ప్రాసెసర్లో ఉన్న మాదిరిగా కచ్చితం గా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ కృష్ణా జిల్లా రంగన్నగూడెం అనే గ్రామంలో 1615 ఎకరాలకు గాను 1400 ఎకరాలలో తప్పులు తడకలుగా పాసుపుస్తకాలు ఉన్నాయని తప్పులు సరిచేసే వరకు పాసుపుస్తకాలు తీసుకోమని, సర్వే రాళ్లు వేయనివ్వమని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.హావైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు పథకం శాశ్వత భూభక్ష పథకం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి కుర్రా నరేంద్ర, ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక కన్వీనర్ చుండూరు రంగారావు, రైతు సంఘాల నాయకులు ఎలినేని కేశవరావు, మర్రాపు సూర్యనారాయణ, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమా వరప్రసాద్, ప్రకాశం,గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం జిల్లాల నుంచి రైతు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వేమూరి శివనాగేశ్వరరావు వితరణ తో బూట్లు సాక్షులు పంపిణీ కార్యక్రమం



**(వి న్యూస్ మచిలీపట్నం):** లేడీ యంప్తల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విశ్రాంతి ఉద్యోగి వేమూరి శివనాగేశ్వరరావు ఇరవై వేల రూపాయలు వితరణ తో గురువారం 40 మంది ఇంటర్ మొదటి తరగతి విద్యార్థినిలకు బూట్లు సాక్షులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఐయినంపూడి ఆనందకుమార్ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగి తన కష్టార్జితం లో కళాశాల విద్యార్థుల కోసం వితరణ అందించటం స్పూర్తిదాయకమని అన్నారు. మరో 71 రోజుల్లో ఇంటర్ పరీక్షలు ప్రారంభం కాబోతున్నయని విద్యార్థినిలు చదువుపై దృష్టి సారించాలని, మంచి మార్కులు పొందాలని అన్నారు. కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు లంకిశెట్టి బాలాజీ విద్యార్థినులకు బూటులు, సాక్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపాల్ ఐయినంపూడి ఆనంద కుమార్ కళాశాలలో అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అందులో భాగంగానే విద్యార్థినులకుహొబూట్లు సాక్సులు, యూనిఫారంలు, ఐడి కార్డులు, వంటి విన్నత పథకాలు ద్వారా ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు విజయశ్రీ, రమణారావు, షాజీదా బేగం, రేపల్లె రాంబాబు, లంకిశెట్టి హరిబాబు తదితరులు పాల్గొన్నారు. పేద కుటుంబాల నుంచి వచ్చిన తమకు బ్రాండెడ్ బూట్లు సాక్సులు పంపిణీ చేసినందుకు విద్యార్థినిలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అప్రజాస్వామిక జీవో నెంబర్ -1 వెంటనే ఉపసంహరించుకోవాలి!

### - ధనకుధరం రంగనాథ్,సిపిఐ( యం.యల్) రెడ్ స్టార్ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యుడు డిమాండ్!



**(వి న్యూస్, చింతలపూడి)** రాష్ట్ర ప్రభుత్వం మరోమారు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ 1816 చట్టాన్ని 1 జి ఓహొగాతెచ్చి ప్రజలు, కార్మికులు మేధావులు విద్యార్థులు పాలకవర్గాలు చేసే అప్రజాస్వామిక విధానాన్ని ప్రశ్నించకుండా చేసిన చట్టాన్ని వ్యతిరేకిస్తూ ఈరోజు ఏలూరు జిల్లా చింతలపూడి మండల కేంద్రంలో సీ.పి.ఐ,యంఎ.యంల్.రెడ్ స్టార్,సి.పి.ఐ,సి.పి.యమ్ లఆధ్వర్యంలో రహదారి దిగ్బంధం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలోసిపిఐ యంయల్ రెడ్ స్టార్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడుహొధనకుధరం రంగనాథ్,యస్.సూర్యకుమార్,మండలకార్యదర్శి కె.గురవయ్య, జిల్లా ఏఐటీయూసీ నాయకులు తొర్లపాటిబాబు పాల్గొన్నారు, రంగనాథ్హొమాట్లాడుతూ కొత్తగా వచ్చిన చట్టప్రకారం ఏ రాజకియపార్టి ఊరేగింపులు సభలు సమావేశాలు బహిరంగంగా చేయకూడదు అలా చేస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు మనదేశంలో వలస వాదులు తెచ్చిన చట్టాన్ని జి.వొ.1గా మునుముందు ఉంచారు ఈ చట్టాన్ని వ్యతిరేకించకపోతే లౌకిక ప్రజాస్వామ్యం ప్రమాదం లో పెట్టుబడులు న్న ది ఇప్పటి కే దళితుల ఆదివాసీ కార్మికులు మేధావులు విద్యార్థులు ఉద్యోగులు వచ్చిన చట్టాలు ప్రమాదమేనని ఉద్యమాలు చేస్తున్నారు ఈ చట్టం వల్ల యావత్ ప్రజానీకానికి ప్రమాదం అంచుల్లో ప్రజాస్వామ్యం కనుక ముక్త కంఠంతో వ్యతిరేకంగా ఉద్యమించాలని కొరుకుతూ చేసిన చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేయటం జరిగింది, ఈ కార్యక్రమంలో సూర్య కుమార్,గురవయ్య, బాబు ప్రసంగించారు.

## సంక్రాంతి పండుగ సందర్బంగా చట్ట వ్యతిరేకమైన జూద క్రీడలు వద్దు

### - సంప్రదాయ క్రీడలు ముద్దు



**(వి న్యూస్ అవనిగడ్డ):** కృష్ణాజిల్లా ఎస్.పీ పీ.జాషువా ఆదేశాల మేరకు అవనిగడ్డ సబ్ డివిజన్ పరిధిలోని గ్రామాల్లో సంక్రాంతి సందర్భంగా ఎలాంటి జూదాలకు అనుమతి లేదని అవనిగడ్డ డీ.ఎస్.పీ మహమ్మద్ మహబూబ్ బాషా ప్రకటించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా అవనిగడ్డ సబ్ డివిజన్ పరిధిలో ఎవరైనా కోడిపందాలు, పేకాట, గుండాట వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యుల సమక్షంలో సంప్రదాయ పద్ధతిలో పండుగను జరుపుకోవాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు, అసాంఘిక జూద క్రీడలైన కోడి పందాల నిర్వహణకు బరులను సిద్ధం చేయడం, పేకాట, గుండాట, లాటరీ వంటి క్రీడలకు పాల్పడినా, నిర్వహించినా, నిర్వహించే వారికి సహకరించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటి వరకు సబ్ డివిజన్ పరిధిలో గతంలో జూద క్రీడలలో పాల్గొన్న వారిని, నిర్వాహకులను గుర్తించి వారు మరల కోడిపందాలలో, ఇతర క్రీడల్లో పాల్గొనకుండా పోలీస్ స్టేషన్ల పరిధిలో 33 కేసులు నమోదు చేసి 52 మందిని రెవెన్యూ అధికారుల సమక్షంలో బైండోవర్ చేయడం జరిగిందన్నారు. ఇంకా మరి కొంతమంది నిర్వాహకులను బైండ్ ఓవర్ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అయినప్పటికీ వారి ప్రవర్తనలో మార్పు రాకుండా అసాంఘిక జూద కార్యకలాపాలు నిర్వహిస్తే వారిపై మరింత కఠినంగా చట్ట ప్రకారం చర్యలకు ఉపక్రమిస్తామని తెలియచేశారు. కాబట్టి ఈ పండుగను ప్రజలందరూ సాంప్రదాయ రీతిలో కుటుంబ సభ్యుల సమక్షంలో సంతోషంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఎవరైనా ఇటువంటి చట్ట వ్యతిరేక జూద కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే డైల్హొ100, సమీప పోలీస్ అధికారులకు తెలియజేయాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా డీ.ఎస్.పీ మహమ్మద్ మహబూబ్ బాషా ప్రకటించారు.

## నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ కల్పన నిమిత్తం ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్



**(వి న్యూస్, నందిగామ):** నందిగామ పి.జే.ఆర్ కళాశాల ఆధ్వర్యంలో నడుపుతున్న కోచింగ్ సెంటర్ నందు ఈరోజు జరిగిన ఒక కార్యక్రమంలో నిరుద్యోగ యువతీయువకుల ఉద్యోగ కల్పన నిమిత్తం, ఉద్యోగాల కొరకు కాంపిటేటివ్ పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు మంత్రి జోగి రమేష్ ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావుహొ,హొఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ , దాతృత్వంతో,వారి సొంత నిధులతో పేద వర్గాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత ఉద్యోగాలు సాధించేలా ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం ఎంతో గొప్ప విషయం అని, స్టడీ మెటీరియల్ ద్వారా భవిష్యత్తులో ఎస్సై, ఎమ్మార్వో వంటి ఉన్నత ఉద్యోగాలు పొందిన వారు పడే సంతోషం మాటల్లో వర్ణించలేదని ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ పేర్కొని ఇంతటి మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీహొమొండితోక అరుణ్ కుమార్ , స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు పెద్ద సంఖ్యలో విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## వైయస్సార్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన చీకటి జీవో నెంబర్ 1 ని వెంటనే ఉపసంహరించాలి : సిపిఎం కార్యదర్శి




**(వి న్యూస్ మచిలీపట్నం):** రాష్ట్రంలో రోడ్ షోలు ర్యాలీలు నియంత్రించేందుకు జారీ చేసిన జీవో నెంబర్ ఒకటిని తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ నగర కార్యదర్శి బూర. సుబ్రహ్మణ్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో కోనేరు సెంటర్లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ ఒకటిని వెంటనే ఉపసంహరించు కోవాలని కోరుతూ నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తన వైఫల్యానికి అప్పగించుకోవడానికి ఈ జీవో తీసుకొచ్చిందని, ఈ జీవో వల్ల ప్రజల భావ ప్రకటన స్వేచ్ఛపై ప్రభుత్వం చేస్తున్న దాడి అని ఆయన అన్నారు.సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు%ఎష్ట్ర%.రాజేష్ మాట్లాడుతూ ఈ జీవో అమలు వల్ల ప్రజల ప్రతిపక్షాల ప్రజాతంత్ర వాదుల నోరునొక్కటమే, నిరసన తెలియజేసే హక్కును కూడా ఈ ప్రభుత్వం నిషేధిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం రోడ్ షోలు ర్యాలీలు నియంత్రించే జీవోను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ నాయకులు కి. శర్మ మాట్లాడుతూ ప్రజలు తమ హక్కుల కోసం ఆందోళన చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల యంత్రాంగం మనిషి వేస్తు ముందస్తు అరెస్టులు చేస్తుందని, సభలకు ర్యాలీలకు అనుమతించడం లేదని ఈ జీవో వల్ల ప్రతిపక్షాలు ప్రజాతంత్ర వాదుల నోరునొక్కటమే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర కమిటీ సభ్యులు సిహెచ్ జయ రావు, ఎండి యూనస్, ఈడే రామారావు, కే అంబా ప్రసాద్, ముఠా యూనియన్ నాయకులు జొన్నలగడ్డ నాగ శివ, కార్యదర్శి గోళ్ళ చంటి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వనిత ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ



**(వి న్యూస్ మచిలీపట్నం):** వాసవి క్లబ్ వనిత వారు నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన అధ్యక్షురాలు గా జల్లూరి దివ్య శ్రీ, కార్యదర్శిగా తమ్మన అనూరాధ ,కోశాధికారి గా అన్నం.సునిత ఆధ్వర్యంలో మొట్టమొదటి గా మన మచిలీపట్నం లో స్థానిక గొడుగు పేటలోని శంకర మఠం ఆవరణంలో ముగ్గులు పోటీ నిర్వహించారు. ఈ పోటీలో 20 మంది పాల్గొన్నారు. వారిలో మొదటి ప్రైజ్ గా నాన్ స్టిక్ ,నాన్ స్టిక్ కడాయి ని బి . అరుణ గెల్చుకున్నారు. రెండో ప్రైజ్ గా ఇడ్లి కుక్కర్ ను జె స్వాతి గెలుపొందారు. మూడో ప్రైజ్ గ మిల్క్ కుక్కర్ ను ఎస్. స్వప్న , నాలుగో బహుమతి ఆయిల్ బాటిల్సు రత్నమాల, తదితరులు గెలుపొందారు. బహుమతులను పాస్ట్ జోన్ చైర్పర్సన్ శ్రీకాకోళపు రేణుకా రాణి,ప్రెసెంట్ జోన్ చైర్పర్సన్ వేముల శిరీష,డిస్ట్రిక్ ప్రోగ్రాం ఆర్డినేటర్ రంగనాయకులు, 38 వ డివిజన్ ఇంచార్జ్ ఎస్ ఎన్ గుప్త కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ టి శ్రీనివాస్, 39డివిజన్ కార్పొరేటర్ గోపిశెట్టి సతీష్ సహకారంతో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జి నందిని ,గుడివాడ కళ్యాణి పాల్గొన్నారు.


V స్మార్ట్ యాడ్స్

**Insurance**

యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అన్ని రకాల వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించబడును. ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వారు సంప్రదించండి: టి.సి.ఎన్ శ్రీనివాస్. 9246761404 08672-221097

**LOANS**

HOME LOANS BUSINESS LOANS... PLEASE CONTACT: 9399936609

**వి స్మార్ట్ యాడ్స్ కేవలం రూ.100/-లకే స్మార్ట్ యాడ్..**

సంప్రదించండి 9848667347

**LOANS**

పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్, అగ్రికల్చర్ లోన్స్, ఎడ్యుకేషన్ లోన్స్ అన్ని రకాలలోన్స్ 2 రోజుల్లో ఇప్పించబడును. వడ్డీ 50 పైసలు. 1 లక్ష నుంచి 50లక్షల వరకు ఇవ్వబడును. కావల్సిన వారు సంప్రదించండి: 7095129660

**మస్కిటో డోర్స్&విండోస్**

చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్... అల్యూమినియమ్ మస్కిటో డోర్స్&విండోస్ తయారు చేయబడును. మరియు రిపేర్ చేయబడును. సంప్రదించండి: **చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్** గొడుగుపేట-మచిలీపట్నం సెల్:9182197822 9121605277

**తక్కువధరకే ప్రకటనలు**

ఇల్లు/స్థలం అమ్మలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూస్‌లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి. మరిన్ని వివరాలకు సంప్ర: 9848667347

**LOANS**

BUSINESS LOANS MORTIGAGE LOANS CONTACT: 9491624334

**అమ్మబడును**

మచిలీపట్నం శివారు రాడార్ కేంద్రం దగ్గర కళ్యాణీటౌన్‌షిప్‌లో 300గజాల ఫ్లాట్ అమ్మబడును. కావల్సిన వారు సంప్రదించండి: సెల్: 7032931205 సంప్రదించు వేళలు: ఉదయం11 - 2పిఎం







**వంట మనిషి కావలెను**

మచిలీపట్నం జల్లువారితోట డీమార్టు వెనుక నలుగురు గల కుటుంబంనకు వంట మనిషి కావలెను. (నాన్‌వెజ్) సంప్రదించండి: (ఉదయం10 నుంచి2గంటల) సెల్:7032931205









# క్రీడలతోనే ఆరోగ్యం.. మానసిక ఒత్తిడిని అధిగమించగలం

## - డీటీసీ యం పురేంద్ర




**(వి న్యూస్ విజయవాడ):** ప్రతీఒక్కరూ క్రీడా స్ఫూర్తిని కలిగిఉండాలని, విధి నిర్వహణ లో నిత్యం కుస్తీపడుతూ మానసిక ఒత్తిడికి గురయ్యే, ఉద్యోగులకు క్రీడలు ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తాయని డీటీసీ యం పురేంద్ర అన్నారు.

గురువారం స్థానిక బందరు రోడ్డులోని డీటీసీ కార్యాలయ ప్రాంగణంలో రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షు డు యం రాజుబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్ కోర్టును డీటీసీ యం పురేంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా డీటీసీ యం పురేంద్ర మాట్లాడుతూ వయస్సుతో సంబంధం లేకుండా ఉద్యోగులందరు వారికి ఆసక్తి ఉన్న క్రీడల్లో పాల్గొని మానసిక ఉల్లాసాన్ని, ఆరోగ్యాన్ని పొందాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా క్రీడాభివృద్ధిని ఎంతగానో ప్రోత్సాహన్నిస్తోందని ఆయన పేర్కొన్నారు. మనిషి సాగించే జీవన ప్రయాణంలో ఎన్నో ఒత్తిడి ల మధ్య ఒడిదొడుకులను ఎదుర్కొంటూ, మారుతున్న కాలానికి అనుగుణంగా విధులు నిర్వర్తిస్తున్నారు. కానీ వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఈ నిర్లక్షమే మనిషిపాలిట శాపంగా మారుతుందన్నారు. తాజా సర్వేలు దాదాపు 70 శాతం ఆరోగ్య సమస్యలు కేవలం ఒత్తిడి వల్లే వస్తున్నట్లు తేల్చాయని డీటీసీ చెప్పారు. ఆటల ద్వారా ఉపశమనం పొంది ఆరోగ్యాంను కాపాడుకోవాలని డిటిసి కోరారు. హౌరవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు యం రాజుబాబు మాట్లాడుతూ అధికారులు ఉద్యోగుల మధ్య పరస్పర స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించేందుకు, కలిసిమెలిసి పనిచేసేందుకు ఈ ఆటలు దోహదపడతాయని అన్నారు. ఉద్యోగులలో ప్రతిభను మెరుగు పర్చుకొనేందుకు ఆటలు పోటీలు దోహద పడతాయన్నారు. రానున్న రోజుల్లో ఆటల పోటీలను కూడా నిర్వహించేలా డీటీసీ పురేంద్ర తో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఉదయం సాయింత్రం సమయాలలో కొంత సమయన్ని ఆటలకు కేటాయించాలన్నారు. ఉద్యోగులు ఆటలు ఆడుకొని, శారీరక దృఢత్వాన్ని పెంపొందించు కొనే విధంగా బ్యాడ్మింటన్ కోర్టును డీటీసీ పురేంద్ర ప్రోత్సాహంతో నిర్మించడం జరిగిందన్నారు. అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో ఆర్ జగదీశ్వర్ రాజు, మోటార్ వాహన తనిఖీ అధికారులు ఆర్ ప్రవీణ్, ఎస్ శ్రీనివాస్, బి చల్లారావు, కార్యాలయం అధికారులు అబ్దుల్ సత్తార్ ఉద్యోగ సంఘ నాయకులు యం రాజుబాబు, యం ఆనంద్ కుమార్, కెవివి నాగమురళి, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అన్నం.లతా రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ



**(వి న్యూస్ నెల్లూరు):** నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం స్థానిక ఇందిరాభవన్లో సంక్రాంతి పండుగ వేడుకల్లో భాగంగా నెల్లూరు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అన్నం.లతా రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆస్తుల పరిరక్షణ కమిటీ ఛైర్మన్,నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు.దేవకుమార్ రెడ్డిని పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. తదుపరి ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విజేతలకు దేవకుమార్ రెడ్డి చేతుల మీద బహుమతులు అందజేశారు. మొదటి విజేతకు కళ్యాణ్ జ్యూవెలరీ నుంచి బంగారు ముక్కు పుడకలు,రెండవ విజేతకు వెండి పాత్ర,మూడవ , పోటీలో పాల్గొన్న ఇతర పోటీదారులకు గృహోపకరణాలు అందజేసి అభినందించారు. అనంతరం దేవకుమార్ రెడ్డి మాట్లాడుతూ... నెల్లూరు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అన్నం.లతారెడ్డి నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీని ప్రజల్లో బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా పని చేస్తుందని అభినందించారు. సంక్రాంతి పండుగ అంటేనే ముగ్గులు,గొబ్బెమ్మలు,బసవన్న నాట్యాలు ఇలా అనేక ప్రత్యేకతలు కలిగిన పండుగ. ఈ పండుగలో కులమతాలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ ఎంతో సంతోషంగా సందడి చేసే ఈ పండుగను పురస్కరించుకుని ప్రతీ సంవత్సరం సంక్రాంతికి ఇలా ముగ్గుల పోటీలు,ఆటల పోటీలు నిర్వహించే క్రమంలోనే ఈరోజు కూడా ముగ్గుల పోటీ ఏర్పాటు చేసి అందరికీ ఉస్తాహాన్ని నింపడం సంతోషకరంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ప్రజల పక్షాన పోరాటాలు చేయడంలో మరియు పార్టీలో వుంటూ ఇతరులను ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి రంజింపజేయడంలో అన్నం.లతారెడ్డి ఎప్పుడూ ముందుంటుందని అభినందించి పార్టీని పటిష్టపరిచేందుకు మరెక్కువగా కృషి చేయాలని సూచించారు. పై కార్యక్రమంలో నెల్లూరు జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఏటూరి.శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కొండా.అనిల్ కుమార్,మైనారిటీ అధ్యక్షుడు షేక్.అల్లావుద్దీన్,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పప్పర్తి.గణేష్ బాబు,సోషల్ మీడియా ఇంఛార్జ్ షేక్.హుస్సేన్,మాజీ కోవూరు మండలాధ్యక్షుడు నర్రంభాక.మోహన్ రెడ్డి,నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మంజుల,బుచ్చి మండలాధ్యక్షుడు బిట్టా.కిషోర్ బాబు,షేక్.రిజ్వానా,హాజీ హనీఫ్,షేక్.సాజిద్ అలీ, అలీమా తదితరులు పాల్గొన్నారు.

# నేరాలను కప్పిపుచ్చే కుట్ర జీవో నెం-1

## - రాజ్యాంగం వ్యతిరేక జీవో ఇది : శాసన మండలి సభ్యులు,గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ బచ్చుల అర్జునుడు



**(వి న్యూస్ గన్నవరం):** కుప్పంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుహోరోడ్ షో ను పోలీసులు అడ్డుకున్న నేపథ్యంలో దీనిపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి శాసనమండలి సభ్యుడు , టిడిపి ఇంచార్జ్ బచ్చుల అర్జునుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ వన్ ప్రతులను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శాసన మండలి సభ్యుడు బచ్చుల అర్జునుడు మాట్లాడుతూ... రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కులను హరించే విధంగా ఈ జీవో నెంబర్ వన్ ఉందని అన్నారు. ఆర్టికల్ 19 కి జీవో నెంబర్ వన్ విరుద్ధం అని తెలిపారు. ఇప్పటివరకు జగన్ రెడ్డి పరదాలు, బారికేట్లు, ఇనుప కడ్డీలు, పోలీసుల వలయం మధ్య దాక్కుంటున్నాడు అని అనుకుంటున్నాంగానీ నేడు ఇంకా బరితెగించి జీవోల చాటున జగన్ రెడ్డి దాక్కుంటున్నాడు అంటే జగన్ రెడ్డికి ఓటమి భయం తారాస్థాయికి చేరింది అని అన్నారు.

జగన్ రెడ్డి హిట్లర్,ముసోలిని, బ్రిటిష్ వారి నిరంకుశత్వం పాలనను మురిపించేలా పాలన సాగిస్తున్నారు అని ఎద్దేవా చేశారు. ఈ విషయాలు అన్నీ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు అని ప్రజలు అంతిమ తీర్పు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నారని జగన్ రెడ్డి నియంతృత్వ పాలనకు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు,రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న,మండల పార్టీ అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు, దయాల రాజేశ్వరరావు, ఆరుమల్ల వెంకట కృష్ణారెడ్డి, గొడ్డళ్ళ చిన్న రామారావు గన్నవరం టౌన్ అధ్యక్షుడు జాస్తి శ్రీధర్,మండల ప్రధాన కార్యదర్శులు బోడపాటి రవికుమార్,కోనేరు సందీప్,రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి, రాష్ట్ర మహిళా కార్యదర్శి మండవ లక్ష్మి, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి గూడవల్లి నరసయ్య,రాష్ట్ర టిఎన్టియుసి అధికార ప్రతినిధి బుస్సే నాగప్రసాద్,రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కొసరాజు సాయి,రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి చెన్నుబోయిన శివయ్య,జిల్లా ఉపాధ్యక్షుడు దండు సుబ్రహ్మణ్యం రాజు,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మేడేపల్లి రమాదేవి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మోదుగుమూడి సత్యనారాయణ,నియోజకవర్గ టిఎన్టియుసి అధ్యక్షుడు ఆళ్ల శ్రీనివాసరావు,నియోజకవర్గ అంగన్వాడి అధ్యక్షురాలు కంభంపాటి లక్ష్మి,మండల మహిళా అధ్యక్షురాలు చిక్కవరపు నాగమణి, మండవ రమ్యకృష్ణ,మండల మైనార్టీ అధ్యక్షుడు అభుల్యాజ్ ,మండల ఐటీడీపీ అధ్యక్షుడు చిట్టూరి వెంకటేశ్వరరావు,సీనియర్ నాయకులు బొప్పన హరికృష్ణ, చిరుమామిళ్ల సూర్యం,జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నిమ్మకూరు మధు,జిల్లా తెలుగు యువత కార్యదర్శి పోకా కిరణ్,జిల్లా అంగన్వాడీ అధ్యక్షురాలు పొడిలి లలిత,జిల్లా రైతు ఉపాధ్యక్షుడు మొవ్వ వెంకటేశ్వరరావు ,జిల్లా అంగన్వాడి అధికార ప్రతినిధి బుస్సే సరిత దేవి,నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మజ్జిగ నాగరాజు,మండల తెలుగు యువత అధ్యక్షులు అయ్యప్ప రెడ్డి, గంప శ్రీనివాస్ యాదవ్,మండల ఉపాధ్యక్షుడు కంచర్ల ఈశ్వరరావు,నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి జాస్తి శేషు,వెంకన్న, నేరుసు శ్రీకాంత్, జొన్నలగడ్డ సుధాకర్, సూర్య ప్రకాష్, బొమ్మసాని అరుణ్ కుమారి,తంగిరాల నాగమల్లేశ్వరి, అట్లూరి రామ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నియంతృత్వ పోకడలను మానుకోవాలి: జక్కా శ్రీనివాస్



**(వి న్యూస్, పొన్నూరు):** కందుకూరు, గుంటూరు సభల్లో జరిగిన తొక్కిసలాట దురదృష్టకరం అని, ఇలాంటి సంఘటనలను పార్టీలకి అతీతంగా ఖండించాల్సిందే అని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, దీనిని కారణంగా చూపి రాజకీయ లబ్దిని పొందాలని చూడటం మంచిది కాదని, జి ఓ నెంబర్ :1 /2023 ద్వారా ప్రతిపక్షాల గొంతు నొక్కే కార్యక్రమానికి ప్రభుత్వం చూడటం పిరికి చర్య అవుతుందని, ప్రతిపక్షాల విమర్శలను పాలన మెరుగుపర్చుకోవటానికి చూడాలేగాని, ప్రతిపక్షాల గొంతు నొక్కటం సబబు కాదని" పొన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జక్కా శ్రీనివాస్ అన్నారు.జి ఓ నెంబర్ :1 /2023 పై గురువారం నిర్వహించిన సమావేశంలో జక్కా మాట్లాడుతూ – "ప్రభుత్వం రాష్ట్రంలో సభలు, యాత్రలు రద్దు చేయటం అంటే రేవు దాటాక తెప్పతగలెయ్యటమే అని, పాదయాత్రలు, సభలు నిర్వహించకుండా రాజకీయాలు ఉండవని, ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీగా డిమాండ్ చేస్తున్నామని" అన్నారు.

# హిట్లర్, తుగ్లక్, గోబెల్స్ లకు ప్రతిరూపం జగన్ మోహన్ రెడ్డి

# జీవో నెం.1తో ప్రశ్నించే గొంతును అణచివేస్తున్న ఏ1



**(వి న్యూస్, మచిలీపట్నం):** చీకటి జీవోలతో ప్రజలు, మీడియా, ప్రతిపక్షాల గొంతు నొక్కేస్తున్న వైసీపీ పాలకులు తెలుగుదేశం పార్టీ నాయకుడు కొట్టే వెంకట్రావు మచిలీపట్నంలో గురువారం ఆయన కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశం వివరాలు... రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోంది అని అన్నారు. పాలకులను ప్రశ్నించే, విమర్శించే హక్కు ప్రతిపక్షానికి, పౌరులకు రాజ్యాంగం కల్పించింది అని తెలియజేసారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆర్టికల్ 19 ని అడ్డుకొనే చట్టమే లేదు అని అన్నారు.అత్యంత దుర్మార్గమైన బ్రిటీష్ కాలం నాటి యాక్ట్ 1861 ఉపయోగించి ఏపీలో ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు ధర్నాలు, నిరసనలు, ర్యాలీలు, సభలు, రోడ్‌షోలు నిర్వహించరాదంటూ అనుమతి నిరాకరిస్తూ జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ పాలకులు ప్రభుత్వం అర్ధరాత్రి చీకటి జీవో నెం. 1ని జారీ చెయ్యడం దుర్మార్గపు చర్య అని అన్నారు. రాష్ట్రపతి అనుమతి లేకుండా ఇష్టానుసారంగా చట్టాలను మారుస్తున్నారు, ఈ ధోరణిని అరికట్టలేకపోతే ప్రజాస్వామ్య మనుగడ పెను ప్రమాదంలో పడటం కాయం అని అన్నారు. ప్రజలు, ప్రజాసంఘాలు ప్రతిపక్షాల, మీడియా గొంతునొక్కేస్తున్నారు. ఇది ప్రజా స్వామ్యమా?జగన్ స్వామ్యమా? రాష్ట్రం జగన్ జాగీర్ అనుకొంటున్నారా? అని ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి 144, 30 సెక్షన్లు నిరంతరం అమలు చేస్తూనే ఉన్నారు.

జగన్మోహన్ రెడ్డి ప్రతి పక్షంలో వున్నప్పుడు అనేక రోజులు రోడ్ల పై పాదయాత్రలు,దీక్షలు చేశారు? ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం అడ్డుకొంటే జగన్ రెడ్డి పాదయాత్ర చేసేవారా?అని అడిగారు. ప్రతిపక్షాల సభలకు, రోడ్డు షోలకు అనుమతి నిరాకరిస్తూ జీవో తెచ్చిన జగన్ రెడ్డి రాజమండ్రిలో, విజయనగరంలో రోడ్డు షోలు, ర్యాలీలు చేశారు. ప్రభుత్వానికి ఒక న్యాయం, ప్రతిపక్షాలకు మరొక న్యాయమా? అని అన్నారు. జగన్ ప్రభుత్వంలో నిర్బంధం, అణచివేతలు, వేధింపులు, రౌడీయిజం తారాస్థాయికి చేరింది. ముందస్తు అరెష్టులకు పాల్పడటం, గృహ నిర్బంధాలు వంటి నిరంకుశ చర్యలతో పాలన సాగిస్తున్నారు. విద్యార్థులు, కార్మికులు, రైతులు, నిరుద్యోగులు, మహిళలు, ప్రభుత్వ ఉద్యోగులు వారి సమస్యలపై శాంతి యుత ప్రదర్శనలను అణచివేస్తున్నారు అని అన్నారు.


ఈ ధోరణిని అరికట్టలేకపోతే ప్రజాస్వామ్య మనుగడ పెను ప్రమాదంలో పడటం కాయం. రాష్ట్రంలో ఒక హిట్లర్,ఒక తుగ్లక్,ఒక గోబెల్స్ లకు ప్రతిరూపం అయిన పరిపాలన సాగుతుందని ప్రతిపక్ష నేతగా చంద్రబాబు కుప్పంలో ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ఉంటే పాలకులు అడ్డుకోవడం దుర్మార్గమని, చంద్రబాబుకు మద్దతుగా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసనలు తెలుపుతూ ఉంటే వారిని అక్రమంగా హౌస్ అరెస్టులు చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు.

# "ఐ.ఎన్.టి.ఎస్.ఓ" లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ...



**(వి న్యూస్, కైకలూరు)** :స్థానిక శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థుల నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ (ఐ ఎన్ టి ఎస్ ఓ 2022) గాను నిర్వహించిన పరీక్షలలో సత్తా చాటారు. దీనిలో భాగంగా ఎం టి ఎస్ ఓ లో 65, ఎస్ టి ఎస్ ఓ లో 65, జి టి ఎస్ ఓ లో 12,ఈ టి ఎస్ ఓ లో 48, ఏ టి ఎస్ ఓ లో 6, మొత్తం 196 మంది విద్యార్థులు సెకండ్ లెవెల్ కి అర్హత సాధించారు ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ డి.సురేంద్ర మాట్లాడుతూ ఒలింపియాడ్ల రారాజు శ్రీ చైతన్య స్కూల్ ఇంకా మరెన్నో విషయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ఇంచార్జ్ ఎస్.పార్థసారథి , రీజనల్ కోఆర్డినేటర్ సిహెచ్.ఉదయభాస్కర్ , ఏవో పి.దానయ్య , డీన్ సిహెచ్.వెంకటేశ్వరరావు , సి.ఇంచార్జ్ పి.నవీన్ కుమార్ , విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఏమీ చదవు రాని మంత్రసాని నూటికి 99% శాతం ఫ్రీ డెలివరీ లు చస్తుంది.



**(వి న్యూస్ మార్కాపురం):** ఏమీ చదవు రాని మంత్రసాని నూటికి 99% శాతం ఫ్రీ డెలివరీ లు చేస్తే... ఎం బి బి ఎస్ , డి జి ఓ లు, ఎం డి డి జి ఓహోలు చదివి నార్మల్ డెలివరీ చేయలేని డాక్టర్లు దాదాపు 80% మంది మన దేశంలో ఉన్నారు. అలాంటి ఒకావిడ జీవితం మీకోసం... సూలగుత్తి నరసమ్మ: 97 సంవత్సరాల వయస్సున్న ఈమె కర్ణాటక రాష్ట్రం వెనుకబడిన కొండ ప్రాంతంలో ఎటువంటి వైద్య సదుపాయాలు లేని, కనీసం రోడ్డు సదుపాయాలు కూడా లేని తాండాలలో ప్రక్రుతి వైద్యం చేస్తుంది. ముఖ్యంగా గర్భవతులకు సుఖప్రసవం చేయించడంలో ఈవిడ దిట్ట. ఆధునిక స్కానింగ్ సైతం గుర్తించలేని కొన్ని గర్భస్థ శిశువు లక్షణాలను ఈవిడ తన ప్రక్రుతి వైద్య విధానం ద్వారా ఖచ్చితంగా గుర్తించగలదు. స్పెషలిస్ట్ గైనకాలజిస్టులు, రేడియాలజిస్టులు సైతం ఈవిడ ప్రతిభకు అబ్బురపడుతారు., బెంగుళూరులోని అనేక మల్టీ /సూపర్ స్పెషలిటీహౌఆసుపత్రుల డాక్టర్లు సైతం ఈవిడకు అభిమానులు గా ఉన్నారు., తల్లి గర్భంలో ని శిశువు నాడి ఎలా కొట్టుకుంటుంది, తల ఏ దిశలో ఉంది, ఉమ్మనీరు పరిస్థితి, శిశువు ఆరోగ్యంగా ఉందా, అంగవైకల్యం ఏమైనా ఉందా, ప్రసవం ఎన్ని రోజుల్లో కాగలదు, సిజేరియన్ తప్పనిసరా, పుట్టబోయే బిడ్డ బరువు ....వంటి విషయాలు ఖచ్చితంగా చెబుతుంది., ఒకవేళ సిజేరియన్ తప్పనిసరి అయితే ముందే హెచ్చరించి తగిన సూచనలు చేసి సమీప ఆసుపత్రికి ముందే చేరేలా చేసి ప్రమాదాన్ని నివారిస్తుంది. "సూలగుత్తి" అంటే కన్నడ భాషలో ప్రసవాలు చేసే దాది లేదా మంత్రసాని అని అర్థం. ఈమె నిరుపేద కుటుంబంలో జన్మించింది. ఈమె తన జీవిత కాలంలో 15,000 పైగా ప్రసవాలు చేసింది., తను ఎటువంటి డబ్బులూ తీసుకోదు., ఎవరైనా తనకు డబ్బులు గాని, బహుమతులు గానీ తన ఇంటికి పంపిస్తే వాటిని ఆవిడ స్వయంగా పంపించిన వారి ఇంటికి వచ్చి ఇచ్చిపోతుంది., ఆమె రోజువారీ వ్యవసాయ కూలీగా బ్రతుకుతున్నారు. తుంకూర్ యూనివర్సిటీ ఆమె నిస్వార్థ సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది...

## పేరు మార్పు

సరికొండ త్రిపుర వెంకట రాఘవమ్మ w/o యేనుగుధాటి కృష్ణకిషోర్, డోనెం:74-28/2-6/2, ఎన్టీఆర్‌రోడ్డు,పటమట, విజయవాడ. ప్రస్తుతం మచిలీపట్నంలో ఉంటున్నాము. నా అసలు పేరు సరికొండ త్రిపుర వెంకట రాఘవమ్మ. నాకు యేనుగుధాటి కృష్ణకిషోర్‌తో వివాహం జరిగి తర్వాత నా పేరు యేనుగుధాటి త్రిపుర వెంకట రాఘవమ్మ అయ్యింది. అయితే నాకు సంబంధించిన ఆధార్‌కార్డు, ఓటరుకార్డులలో సరికొండ త్రిపుర వెంకట రాఘవమ్మ అనే నమోదయ్యింది. సరికొండ త్రిపుర వెంకట రాఘవమ్మ అయినా యేనుగుధాటి త్రిపుర వెంకట రాఘవమ్మ అయినా నేనే అని గుర్తించగలరు. ఇట్లు.,

సరికొండ త్రిపుర వెంకట రాఘవమ్మ w/o యేనుగుధాటి కృష్ణకిషోర్,
డోనెం:74-28/2-6/2, ఎన్టీఆర్‌రోడ్డు,పటమట,విజయవాడ.

Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279